

## అక్రమంగా గోవులను తరలిస్తున్న

# కంటేనర్‌ను అడ్డుకున్న బీజేపీ నాయకులు

### విజయవాడ నుండి హిందూపురంకు తరలింపు -కంటేనర్లో 89 గోవులు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 7**

గిద్దలూరు పట్టణం వద్ద ఆవులను అక్రమంగా తరలిస్తున్న కంటైనర్ ను బుధవారం నాడు బీజేపీ నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ కార్యకర్తలుఅడ్డుకున్నారు. కంటేనర్ విజయవాడ నుండి హిందూపూర్ కు అక్రమంగా తరలిస్తుండగా బుధవారం ఉదయాన్నే గిద్దలూరు కు చేరుకుంది కంటేనర్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆపారు కంటేనర్ లోనుండి పశువుల అరుపు వినబడగా అక్కడే ఉన్న బీజేపీ నాయకుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ కు అనుమానం వచ్చి కంటేనర్ ను అడ్డుకుని రెవెన్యూశాఖ అధికారులకు ఇతర బీజేపీ నాయకులకు సమాచారం ఇచ్చారు దాంతో అధికారులు బిజెపి నాయకులు వచ్చి కంటేనరను అడ్డుకుని మార్కెట్ యార్డుకు తరలించి గోవులను కంటేనర్లో నుండి క్రిందకు దించారు. కంటైనర్ లో 89 గోవులు ఉన్నాయి ఈ గోవులను విజయవాడ నుండి హిందూపురంకు కోతకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది ఇందులో కొన్ని గోవులు అస్వస్థతకు గురికాగా పశువైద్యాధికారిని రప్పించి వైద్యం చేయిస్తున్నారు. కంటైనర్ ను పోలీసులు స్వాదీనపరచు కొని కేసు నమోదు చేసి డ్రైవర్ను విచారిస్తున్నారు. గోవులను తరలిస్తున్న కంటేనర్ ను అడ్డుకున్న వారిలో బిజెపి నాయకులు బి వెంకట రామాంజనేయులు కో కన్వీనర్ గుమ్మా రాముడు మునగనూరి రామకృష్ణ కె తిరుపాల్ రెడ్డి ఎం వి రమణ కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి విఆర్వో వై పి రంగయ్య లు ఉన్నారు.

పెన్ పవర్ ప్రకాశం బాపట్ల । । నెల్లూరు

# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం...

### ఎస్సీవర్గీకరణ న్యాయమైన డిమాండ్. - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,7**

ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. బుధవారం మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ ఆధ్వర్యంలో దామచర్ల జనార్ధన్ నివాసంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు, మరియు మాదిగ పెద్దలతో ఎమ్మెల్యే జనార్ధన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, ఆ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. వర్గీకరణ విషయంలో మొదటి నుండి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుకూలంగా ఉన్నారని, గతంలో కూడా 2000 నుండి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అదేవిధంగా వాస్తవానికి మాదిగ మరియు మాదిగ ఉప కులాలు వర్గీకరణ విషయంలో వెనకబడిపోయాయని,తప్పనిసారిగా సామాజిక న్యాయం అవసరమని, దానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో మాదిగలు అత్యధికంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఓట్లువేసి, ప్రభుత్వం రావడానికి దోహద పడ్డారని, వారికి పార్టీ తప్పనిసరిగా అండగా నిలబడుతుందని ఆయన అన్నారు. అనంతరం మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ ఎమ్మెల్యే జనార్ధన్ తో మాట్లాడుతూ 30 సంవత్సరాల ఉద్యమం ప్రయాణంలో,అనేక ఒడిదుడుకులు, ఇబ్బందులు, కష్టాలు, నష్టాలు, బలిదానాలు అరెస్టులు, జైలు జీవితం, అనేక ఇబ్బందులు పడ్డామని, సుప్రీంకోర్టు తీర్పు వల్ల అన్ని కష్టాలు వచ్చినా కూడా వాటిని మర్చిపోయామని, మా బిడ్డల భవిష్యత్తు వర్గీకరణతోనే ముడి పడిందని, దానికోసం తెలుగుదేశం పార్టీ చేసిన కృషి వల్లే వర్గీకరణ విషయం గతంలో సాధ్యపడిందని, ఇప్పుడు కూడా అండగా ఉన్నందుకు తెలుగుదేశం పార్టీకి ప్రధానంగా ఎమ్మెల్యే జనార్ధన్ కు శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా జిల్లా అధికారుల పోస్టుల్లో కూడా మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యేతో అన్నారు. ఈ కార్యక్రమంలో సుజన్ మాదిగ తో పాటు, ఏబీఎమ్ డిగ్రీ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ సింగ్, కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్ మాగులూరి ప్రేమ్ కుమార్, ఏబీఎమ్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కొమ్మూరి రవిచంద్ర, ఏబీఎమ్ డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు తేళ్ల ఇమాన్యుల్, ప్రముఖ న్యాయవాది సుందర్ సింగ్, రాయపాటి వినోద్, పసుమర్తి హగ్గయ్యరాజ్, పాటిబండ్ల రాజశేఖర్, బందారు ఏసోబు, అంగలకుర్తి ప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ మహిళల పెంపుపై పార్లమెంటులో ప్రశ్నించిన మాగుంట..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,7**

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలురంగాలలో ఉద్యోగం మరియు శిక్షణలో పనిచేసే/వర్కింగ్ వ్యక్తులు వివరాలు, మహిళల పెంపుదలకు ప్రభుత్వ పథకాలు - కార్యక్రమాలు, ఖర్చుచేసిన నిధులు, లబ్ధిదారులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయక మంత్రి సుశ్రీ శోభ కరంద్లజీ సమాధానమిస్తూ ప్రతి ఏడాది కేంద్ర గణాంక మరియు కార్యక్రమాల నిర్వహణ శాఖ ఉపాధి-నిరుద్యోగంపై సర్వే జరుపుతుందని,చివరి వార్షిక నివేదిక ప్రకారం దేశంలో 15 సంవత్సరాలు దాటిన పనిచేసే వ్యక్తుల శాతం ఆంధ్రప్రదేశ్ లో 2017-18 లో వున్న 57.2 శాతం 2022-23 లో 58.6 శాతానికి పెరిగిందని మరియు 2022-23 లో సిక్కింలో అత్యధికంగా 74.0 శాతం వుండగా, హర్యానాలో అత్యల్పంగా 44.9 శాతం వున్నదని తెలిపారు. దేశం మరియు ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాలలో పనిచేసే మహిళల పెంపుదలకు పి.యం.ముద్ర యోజన,స్టాండ్ అప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, ఉమెన్ ఇన్ సైన్సు ఇంజనీరింగ్మం, ప్రామోటింగ్ ఆపర్చునిటీస్ ఫర్ విమెన్ ఇన్ రీసెర్చ్,పి.యం.ఉపాధి కల్పన,దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీన్ కౌసల్య యోజన,మహాత్మగాంధి జాతీయ ఉపాది హామీ,దీన్ దయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ అర్బన్ లైవ్లీ హూడ్స్ మిషన్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్,రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థలు మొదలగు పథకాలు కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయుచున్నదని, వీటిద్వార మహిళల ఉపాది, నైపుణ్యత తదితర అవకాశాల గత 5 సంవత్సరాల నుండి గణనీయంగా పెరుగుచున్నాయని తెలిపారు. పనిచేసే మహిళల ఉపాది పెంపుకు మహిళా పారిశ్రామిక శిక్షణా సంస్థలు, జాతీయ వృత్తి శిక్షణ సంస్థలు మరియు ప్రాంతీయ వృత్తి శిక్షణ సంస్థలు ద్వార వారికి శిక్షణ ఇవ్వబడుచున్నదని మరియు పనిచేసే 4 కోట్ల యువతకు ఉపాది, నైపుణ్యత తదితర అవకాశాల కల్పనకు 2024-25 బడ్జటులో కేంద్ర రూ. 2 లక్షల కోట్లు ప్రకటించిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

### కక్ష సాధింపు చర్యలకు పాల్పడం

# మంచి పద్ధతి కాదు

**మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి**




**కావలి పెన్ పవర్ ఆగస్టు 7**

పట్టణంలో బుధవారం కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కావలి నియోజకవర్గం లో 125 ఎకరాలు ఆక్రమణకు ప్రభుత్వ భూమి గురైందని చెప్పడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి గెలుపు పొందడం స్వాగతిస్తున్నామని అలాగే కావలి నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపించాలని వారు కోరారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు 125 ఎకరాలు ఆక్రమించారని పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని వాస్తవాలు ఉంటే సర్వే నెంబర్ తో సహా కావలి ఆర్డిఓ ద్వారా శ్వేత పత్రం విడుదల చేయాలని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు బాగున్నారని అలాగే అమ్మిన రైతులు బాగున్నారని కానీ నష్టపోయేది కొనుగోలు చేసే పేదలేనని అలాంటి వారిని కడుపు కొట్టడం మంచి పద్ధతి కాదని తెలిపారు గతంలో అక్రమ లేఔట్లు వేస్తుంటే మా ప్రభుత్వ హయాంలోనే నోడా లేఔట్లను ప్రోత్సహించామని తెలిపారు. ఆ క్రమంలోనే చేపట్టాలంటే మీ దగ్గర ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుడు నాయుడు రాంప్రసాద్ సిరిపురం చెరువులో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఉన్నారని ముందుగా వాటిని తొలగించాలని కోరారు. అలాగే గతంలో మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని బాలకృష్ణారెడ్డి నగర్ పక్కనే ఉన్న లేఔట్ లు కూడా మీదేనని వాటి పరిస్థితిని కూడా తెలపాలన్నారు. అలాగనే గతంలో మా ప్రభుత్వ హయాంలో ట్రంకు రోడ్డు విస్తరణ చేయాలని ప్రత్యేక ఇంజనీర్లతో రూపకల్పన చేసి రోడ్ల డివైడర్స్, ఫుట్పార్క్, డ్రైనేజీలు ఉండేలా రూపకల్పన చేశామని, కానీ మీ మా ప్రభుత్వంలో కొంత పండ్లు లేక నిధులు మంజూరు కాక ఆగిపోయిన మాట వాస్తవమే అన్నారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ట్రంకు రోడ్డు విస్తరణ పై దృష్టి పెట్టి కావలి పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. ట్రంక్ రోడ్డు విస్తరణలో భాగంగా ముసునూరు ఎండ్ వరకు డ్రైనేజీలను నిర్మించి ఉన్నాయన్నారు. అయితే మద్దూరు వద్ద నిర్మించిన డ్రైనేజీలు అడుగుల మేరకు స్థలం వదిలేసి నిర్మిస్తున్నారని, దానివల్ల రోడ్డు విస్తరణ కుంచించకపోవడంతో పాటు మరలా వదిలిన ఆ స్థలం కబ్జాకు గురి అయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. రోడ్డు కూడా విస్తరణ తగ్గిపోతుందని దాన్ని సరిచేసి యధావిధిగా డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. తుమ్మలపెంట రోడ్డును గెలిచిన మూడు రోజుల్లోనే తమ సొంత నిధులతో వేయిస్తామని చెప్పిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు చర్యలు లేవన్నారు. సొంత నిధులతో రోడ్డు వేయాలంటే ఎటువంటి పర్మిషన్లు అవసరం లేదన్నారు. అలానే మున్సిపాలిటీ ప్రభుత్వ వైద్యశాలలు ఎన్నో ఔట్సోర్సింగ్లలో, కాంట్రాక్ట్ బేసిక్, లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం బాధాకరమని వారందరూ కూడా పేదవారైనని తెలిపారు. గతంలో ఎక్కడ కూడా ఇలాంటి ఉద్యోగులను మేము తొలగించలేదని అవసరమైతే మరికొందరిని ఉద్యోగంలో పెట్టడం జరిగిందని ఇప్పుడు అలా కాకుండా వాడిని తొలగించి వారికి వారి పొట్ట కొట్టడం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు. అవసరమైన ఎడల అటువంటి ఉద్యోగులకు మేము అండగా అండగా తొలగించిన అధికారులపై కోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కనుమరులపూడి నారాయణ, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మండల కన్వీనర్ బీద రమేష్ పార్టీ సీనియర్ నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, సాయి, పరుసు మాల్యాద్రి, నాగేశ్వరమ్మ, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

### బేస్తవారిపేటలో యదేచ్ఛగా

## రేషన్ బియ్యం తరలింపు

*25 టన్నుల బియ్యం స్వాధీనం ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది*



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 7**

బేస్తవారిపేట మండలంలోని పలు గ్రామాలలో సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని నెల్లూరు పోర్ట్ కు వెళ్తున్న లారీని బేస్తవారిపేట మండలంలో చింతలపాలెం గ్రామ సమీపంలో తెల్లవారుజామున జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 50 కేజీల తూకం బియ్యం బస్తాలు 550 బస్తాలను విజిలెన్స్ ఎస్పైనాగేశ్వరరావు. ఇన్ఫోర్స్మెంట్ డి టి అనిల్ కుమార్ లారీని స్వాధీనం చేసుకున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాలలో యదేచ్ఛగా సాగుతున్న పిడియస్ బియ్యం స్వేచ్ఛగా వాహనాల్లో తరలిస్తున్న తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్న అధికారులు ప్రతి గ్రామానికి ఒకటి రెండు చోట్ల కొనుగోలు చేసినటువంటి బియ్యం అన్ని ఒకచోటికి చేర్చి అనంతరం లారీలలో నెల్లూరు పోర్టుకు తరలిస్తున్నట్లు సమాచారం. రవాణా చేస్తున్న రేషన్ మాఫియా ప్రభుత్వ పేదల కోసం బియ్యం సరాఫరా చేస్తువుంటే బియ్యం మాఫియా వాళ్లు ఈ వ్యాపారంపై ఆదాయం ఎక్కువగా దందాలు చేస్తున్నారు.

# గిరిజన విధ్యార్ధులతో చపాతీలు చేయించడం పై యస్టికమీషన్ సుమోటోగా స్వీకరించింది

**విధ్యార్ధులతొ చపాతీలు చేయించడం పెద్ద తప్పిదమే**
**విధ్యార్ధులకు చదవడం రావడం లేదు పనులు మాత్రం చేయిస్తున్నారు**
**గిరిజన విధ్యాలయంలొ విధ్యార్ధులను ఆరాతీసి,మెను తీరును పరిశీలించిన యస్టికమీషన్ సభ్యులు వడిత్యా శంఖర్ నాయక్**







**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 7**

ప్రకాశంజిల్లా యర్రగోండపాలెం పట్టణంలోని గిరిజన విధ్యాలయంలో గిరిజన విధ్యార్ధులను వంటశాల పనులకు ఉపయోగించుకుని, వారితో 700 చపాతీలు చేయించిన సంఘటన రాష్ట్ర వ్యాపితంగా చర్చాంశనీయం మారింది ఈ నేపధ్యంలో బుధవారం రాష్ట్ర యస్టికమీషన్ సభ్యులు వడిత్యా శంఖర్ నాయక్ గిరిజన విధ్యాలయాన్ని సందర్శించి విధ్యార్ధులతో కలియతిరిగి నిజనిజా లను వెలికితీసారు. ఈ సందర్భంగా ఆయన తొమ్మిదవ తరగతి విధ్యార్ధులను చపాతీలు చేసిన విషయంపై ఆరా తీసారు, మీరు చదువుకోవడానికేగా వచ్చింది వంటశాలలో మీకేం పని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విధ్యార్ధుల చదువు సామార్ధ్యంపై పుస్తకాలు తెప్పించి చదివించారు,విధ్యార్ధులు తెలుగు,ఇంగ్లీషు సరిగ చదవకపోవడంతో ఉపాధ్యాలను పిలిచి పుస్తకాలు చూసి కూడా పిల్లలకు చదువు రాకపోతే ఎలా ,రేపు పదవతరగతి పరిక్షలు ఎలా రాస్తారని ,వీరికంటే ప్రవేటు పాఠశాలలో చదివే ఓకటవ తరగతి విధ్యార్ధులే బాగ చదువుతున్నారని మీరు ఏం బోధిస్తున్నారని ప్రశ్నించారు. మీరు చదువులు చెప్పడం కంటే చపాతీలు చేపించడం,వంటపనులకు ఉపయోగించడం నేర్పుతున్నారా అని నిలధీసారు. వంటశాలను పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్నా మెనును గిరిజన విధ్యార్ధులకు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతు యర్రగొండపాలెం గిరిజన విధ్యాలయంలో విధ్యార్ధులతో వంటశాలలో చపాతీలు చేయించడం సరిఅయిన పద్దతి కాదని ,ఈ పద్దతి తప్పుగా భావిస్తున్నామని ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ జరగకూడదని హెచ్చరించారు. వంటపనులు చేసే సిబ్బంది లేకపోతే ప్రత్యామ్నాయ మార్గంచూసుకోవాలని చదువుకుని భవిష్యత్తులో స్దిరపడాలని వచ్చిన వెనుకబడిన గిరిజన విధ్యార్ధులతో ఇటువంటి పనులు చేయించడం యస్టి కమీషన్ సుమోటాగా స్వీకరిస్తుందని తెలిపారు. ఈ విషయంపై మానవ హక్కుల సంఘం,జాతీయ యస్టి కమీషన్ ,గవర్నర్ కు ఫిర్యాధు చేస్తామని అన్నారు. గిరిజన విధ్యాలయంలో అధ్యాపకుల కొరత ఉందన్న విషయం తెలుస్తుందని ,వెనుకబడిన గిరిజన విధ్యార్ధులకు నాణ్యమైన విధ్యను అందించే విషయంలో రాజీపడే ప్రసక్తిలేదని అన్నారు. విధ్యార్ధుల వంటశాలలో పనులు చేయించిన తీరుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గంలో గిరిజన విధ్యార్ధిని విధ్యార్ధులకు పదవతరగతి,ఇంటర్ వరకే విధ్యను అభ్యసించే అవకాశం ఉందని,తదుపరి ఉన్నత విధ్యను చదివేందుకు అవకాశం లేకుండా పోతుందన్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు,ముఖ్యంగా ఉన్నత చదువులు చదివేందుకు విధ్యార్ధినులకు ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు తప్పని సరి అని,ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమీషన్ సభ్యులు రమణ,డియల్ డిఓ బి వి యన్ సాయికుమార్ ,తహాశీల్దారు హరిబాబు,సిఐ రాములు నాయక్ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంభం చెరువు కట్టను సందర్శించిన కలెక్టర్ తమీమ్ అన్సారీయ

## చెరువు ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్న కలెక్టర్

## పుష్కలంగా నీరు ఉంటే రైతులకు ఎలా ఉపయోగపడుతుంది -నీటి వృధాను అరికట్టండి







**పెన్ పవర్, కంభం ఆగస్టు 7**

కంభం చెరువును కలెక్టర్ తమీం అన్సారియా సందర్శించడం జరిగింది. చెరువు యొక్క ప్రాముఖ్యతను గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుఆయ కట్ట పరిధిలో ఎంత విస్తీర్ణము ఉన్నదని తెలుసుకోవడం జరిగింది. పుష్కలంగా నీరు ఉంటే రైతులకు ఎలా ఉపయోగపడుతుంటాయని అడిగి తెలుసుకున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చెరువుగా కంభం చెరువుకు పేరు ఉన్నదని 15వ శతాబ్దంలో కృష్ణదేవరాయలు ఈ చెరువును నిర్మించడం జరిగిందన్నారు. ఇలాంటి చెరువులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. సాగు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారుల ఆదేశించడం జరిగింది. చెరువులో పుష్కలంగా నీరు ఉంటే ఈ ప్రాంతంలో పంటలు బాగా పండుతాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. చెరువు మరమ్మత్తులు పై దృష్టి పెట్టాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల తో పాటు స్థానిక తహసిల్దార్ వి కిరణ్ ఆర్ ఐ శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడిల ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల మాసోత్సవాలు



**దర్శి,పెన్ పవర్ ఆగస్టు7**

తల్లిపాల మాసోత్సవాలు బుధవారం శివరాజ్ నగర్ యు పి హెచ్ సి లో ఐ సి డి ఎస్ దర్శి ప్రాజెక్టు అధికారిని సిహెచ్ భారతి అధ్యక్షతన అంగన్ వాడిలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక వైద్యాధికారి కాశీ చేతన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ఉర్రుపాలు అందించటం వలన బిడ్డకు వ్యాధులు సోకకుండా నివారించే శక్తి తల్లి ముర్రుపాలల్లో ఉంటుందని. ప్రతి ఒక్క తల్లి బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని ప్రభుత్వం వారు అందిస్తున్న ప్రతి ప్రోత్సాహాన్ని అందుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు సూచించారు. వైద్యశాల హెచ్ వి ఏ సుహాసిని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు. బాలింత శ్రీలు సకాలంలో వైద్య అధికారుల సూచనల మేరకు పరీక్షలు చేయిం చుకొని సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని తెలిపారు. అనంతరము శివరాజ్ నగర్ అంగన్ వాడి కేంద్రం (3) కు చెందిన గర్భిణీ స్త్రీలకు సీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్వైజర్లు అనురాధ. లతా. రమాదేవి. అంగన్ వాడి కార్యకర్తలు పుష్పాల. బాలమ్మ. పార్వతి. సంధ్య. సుజాత. లక్ష్మీ.. ఏ ఎన్ ఎం లు వైద్య శాల సిబ్బంది. గర్భిణీ. బాలింత స్త్రీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లూరు తహశీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన జీ.స్వర్ణ

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 07**

గుడ్లూరు మండల నూతన తహశీల్దార్ గా జీ.స్వర్ణ బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వోకు రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె తన సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈమె గతంలో నెల్లూరులో ఎలక్షన్ డీటీగా విధులు నిర్వహిస్తూ, ప్రమోషన్ తో గుడ్లూరుకు వచ్చారు. గతంలో ఇక్కడ తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఏవి రమణ తిరిగి గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ మండలం పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యల విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రెవెన్యూ సిబ్బంది కూడా ప్రజా సమస్యల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా తమ విధి నిర్వహణను కొనసాగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఆర్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అంజిలియ్య, మండల సర్వేయర్ అశోక్, వీఆర్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## - మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ ఆగస్టు 7**

డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి డివిజన్ కేంద్రంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నందు నల్సా పథకం 2015, డ్రగ్స్ వాడకం - దుష్పరిణామలపై కనిగిరి మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర నేతృత్వంలో బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తుపదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు. దీనిని తరిమికొట్టే బాధ్యత యువత, విద్యార్థులపై ఉన్నదని పేర్కొన్నారు. అక్రమ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన పరిణామాల గురించి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, న్యాయవాది పాశం పిచ్చయ్య అవగాహన కలిగించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, పారాలీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, కాలేజీ యాజమాన్యం, తల్లిదండ్రులు, మండల న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమ రక్షణకు

# నేతన్నలు ఐక్యంగా పోరాడాలి




**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 7**

భారత జాతీయ వారసత్వ సంపదైన చేనేత పరిశ్రమ, కార్మికుల రక్షణ కోసం చేనేత కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పిలుపు నిచ్చారు. 10వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని భట్టిప్రోలులోని ఎఐటియుసి కార్యాలయం వద్ద బుధవారం చేనేత జెండాను చేనేత కార్మికుడు కె.వీర మోహనరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ,కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన రూ 48 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం రూ 200 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తే కేంద్ర ప్రభుత్వానికి చేనేత పట్ల ఉన్నది సవతి తల్లి ప్రేమ అన్నది చెప్పకనే తెలుస్తుందని ఆయన చెప్పారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమ రక్షణకు,కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన వివిద రాయితీల బకాయిలను తక్షణమే చెల్లించి, సహకార సంఘాలకు పాలక వర్గ ఎన్నికలు నిర్వహించాలని బాలాజీ కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,చేనేత కార్మికులు కె. పార్థసారధి,వంగర ఆంజనేయులు,టి. రఘు రామ్ ప్రసాద్, వి. శ్రీనివాసరావు, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మోక్షగుండంలో పట్టుపురుగుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా

**పెన్ పవర్, బేస్తవారిపేట ఆగస్టు 7**

బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం గ్రామంలో పట్టుపురుగుల కేంద్రాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోక్షగుండం గ్రామ రైతులతో మాట్లాడారు. మోక్షగుండం గ్రామంలోని పట్టుపురుగుల పెంపకం గురించి గ్రామ రైతు పెద్దిరెడ్డి కలెక్టర్ కు వివరించారు.పట్టుపురుగుల వలన రైతులకు ఆదాయం పెరుగుతుందని అందువలన పట్టుపురుగులు పెంపకం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని సేరి కల్చర్ అధికారులను ఆదేశించారు. రైతుల మాట్లాడుతూ ఇప్పుడు పట్టుపురుగుల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని గతంలో ప్రభుత్వం వారు కిలోకి 50 రూపాయలు అదనంగా ఇచ్చే వాళ్ళని ఇప్పుడు ఆ స్కీమును ఎత్తివేసారని ఆ స్కీమ్ అమలయ్యేలా తమరు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సిరికల్చరల్ ఏడి నారాయణరెడ్డి ఎంపీడీవో టీ పార్వతి,డిప్యూటీ తహసిల్దార్ పర్వీన్, వ్యవసాయ అధికారి



మెర్సీ, ఈ ఓ ఆర్ డి రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రమేష్, విఆర్ఓ శివారెడ్డి సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలలో పూడికతీత పనులకు రూ. 33 లక్షల నిధులు మంజూరు

## – పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ ఆగస్టు 7**

కనిగిరి మున్సిపాలిటీలో డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 33 లక్షల నిధులను మంజూరు చేసిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం సమీపంలో వాగు చెప్టా వద్ద కాలువలో పూడిక తీత పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కాలువల్లో పేరుకుపోయిన పూడును తీసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని కాలువల్లో ఈపనులు చేపట్టి ఎక్కడ డ్రైనేజీ నీరు కానీ, వర్షపు నీరు కానీ నిలవకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దారుకు శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి, దారపనేని



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 07**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బుధవారం నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన బీవీ రమణారావుకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపి, కలియుగ దైవం శ్రీ తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా భావించి పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారిరువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, ఎర్ర సింగ్ రాయుడు, తుమ్మ ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 07**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పుకోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని దారపనేని రాజేంద్ర, ధర్మపత్ని అన్నపూర్ణ దంపతుల ఏకైక కుమార్తె పవిత్ర, శ్రీనివాస్ ల నిశ్చితార్థ వేడుకలు తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి అభినందనలు తెలిపి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల కుమారస్వామి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మీడియా ప్రతినిధి దారపనేని నరేంద్ర, పామూరు ఆదిత్య రెసిడెన్షియల్ స్కూల్స్ కరస్పాండెంట్ గడ్డం వెంకటరత్నం, దారపనేని చిన్న చెన్నయ్య, దార పనేని కేశవరావు, నరసింహారావు, తిరి వీధి కేశవరావు, బాలకృష్ణ దంపతులు, హజరత్, గడ్డం రాజేంద్రప్రసాద్, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బత్తిన వారి కుటుంబ సభ్యులు, చిరుకూరి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌గా యు.పుల్లారావు బాధ్యతలు స్వీకరణ



**పొన్నలూరు,పెన్ పవర్ ఆగస్టు 7**

పొన్నలూరు మండల తహసీల్దార్ గా యు పుల్లారావు బుధవారం నాడు పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నలూరు మండలంలో రెవెన్యూ సంబంధమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.మండలంలో అధికారులు తనకు సహకరించాలని కోరారు. మండలంలోని అధికారులు తహసీల్దార్ పుల్లారావుకు శుభాకాంక్షలు తెలిపుతు స్వాగతం పలికారు.

# అమ్మ పాలు అమృతమే!

## కందుకూరు తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇక్బాల్



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

కందుకూరు తహసీల్దారుగా సయ్యద్ ఇక్బాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న తనను నేరుగా కలవవచ్చునని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆదేశాలు పాటిస్తూ పేద ప్రజలకు న్యాయం చేస్తానని తెలిపారు. తిరుపతి జిల్లా నుండి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

## హోంమంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన మోషే

### టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలి



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రకటించనున్న ప్రభుత్వ నామినేటెడ్ , పార్టీ పదవులలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి వారికి అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనితను మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కోరడమైనదని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన హోంశాఖ మంత్రి అనిత తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం 2019 నుండి 2024 వరకు కుటుంబాలను సైతం పక్కనపెట్టి నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం శాయశక్తుల కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వ నామినేటెడ్ , పార్టీ పదవులలో అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని పార్టీ నాయకులు , కార్యకర్తలపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని హోంమంత్రి అనిత చెప్పారని మోషే మీడియాకు తెలియజేశారు. హోంమంత్రి అనితను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్ , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.

## ఖరీఫ్ పంటలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన సదస్సు

**కురిచేడు ఆగస్టు 07 పెన్ పవర్**

వర్ష కాలమునకు అనువైనటువంటి వివిధ రకాలైన ఉద్యాన పంటలలో బెండ, దోస, గోరుచిక్కుడు, మిరప,టమాట మొదలైన పంటలపై దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన కురిచేడు మండలం అలవలపాడు గ్రామంలో ఎస్సీ ఎస్టీ రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం శివ మాట్లాడుతూ మిరప పంటలో ముఖ్యంగా ఉద్యాన పరిశోధన స్థానం లామ్ గుంటూరు నుండి విడుదలైనటువంటి ఎల్సిఎ 684 మరియు 657, టమాటాలో అర్కా అబేద్, అర్క సామ్రాట్ ,అర్కా రక్షక్, బెండలో అర్క నికిత, పర్బని క్రాంతి, దోసలో ఆర్ ఎన్ ఎఫ్163 రకాలు సాగుకు అనుకూలంగా ఉంటాయని రైతులకు చెప్పడం జరిగింది. ఈ మేలు రకాల తో పాటుగా సమగ్ర యాజమాన్య పద్ధతులైన అనగా విత్తన శుద్ధి చేసుకోవడం, నారుమడులలో ట్రైకోడెర్మా సిలింద్రాలను పశువుల ఎరువులతో వేసుకోవడం ఎస్సీ, ఎస్టి రైతులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గంగవరం రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకులు యోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఎస్సీ కౌలు రైతు పంట సాగు ధ్రువీకరణ పత్రం పొందాలని, వేసిన పంటలలో తప్పనిసరిగా ఈ-క్రాప్ట్ నమోదు చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్పీ రైతులు వారు వేసే పంటలలో ఎక్కువ శాతం పురుగుమందులు వాడుతున్నందున, రైతాంగం అంతా కూడా ఎక్కువ పెట్టుబడి పెట్టడం వల్ల దిగుబడి తీసుకోకపోవడం వలన ఎంతో నష్టాలు పాలవుతున్నారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయంలో ఆధునిక మెలుకువలు అవలంబించి పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి పెంచుకోవాలని రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రైతులు మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.



### తల్లిపాలతో బిడ్డకు ఎంతో మేలు..
### నవజాత శిశువుకు సరైన పోషకాహారం
### బిడ్డ చక్కగా ఎదిగేందుకు అనువైన తొలి ఆహారం
### ముగిసిన తల్లిపాలు వారోత్సవాలు
### సూపర్వైజర్ షేక్ షకీల

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

అమ్మంటే ప్రేమకు ప్రతిరూపం.. అమ్మ పాలు బిడ్డకు జీవితాంతం రక్షణ కవచం అమ్మ పాలు అమృతం లాంటివని సూపర్వైజర్ షేక్ షకీలా అన్నారు. బుధవారం పట్టణంలోని మోతాదువారిపాలెంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా షకీల మాట్లాడుతూ తల్లిపాలు ఎక్కువగా స్వీకరించిన వారు రోగనిరోధక శక్తి అధికంగా కలిగి ఉండి జీవితాంతం అనారోగ్యానికి లోనయ్యే అవకాశం తక్కువగా కలిగి ఉంటారు అని అన్నారు. దీంతోపాటు తల్లిపాలు తీసుకోవడం వలన మెదడు చక్కగా ఎదిగి అత్యంత మేధా శక్తి కలిగి





ఉంటారని అన్నారు . వీటన్నింటిని మించి తల్లిపాలు ఇవ్వడం వలన మాతా శిశువుల బంధం దృఢంగా ఉంటుందని అన్నారు. మారుతున్న ఆధునిక యుగంలో తల్లిపాలు ఇస్తే అందం తగ్గిపోతుందన్న అపోహతో కొంతమంది మహిళలు బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం లేదు అయితే తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి కూడా ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు సష్టం చేస్తున్నారని అన్నారు. తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివి. శిశువు పుట్టిన వెంటనే గంటలోపే తల్లి రొమ్ము అందించి మురుపాలు తప్పనిసరిగా పట్టాలి. వ్యాధుల నుంచి రక్షించే శిశువుకు కావలసిన ఖనిజాలు మాంసకృతు లు విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటాయి అని షకిలా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళ్యాణి, అంగన్వాడీ కార్యకర్తలు జరిగిన ధనలక్ష్మి, సుశీల, దివ్యగుల్జార్, జయకుమారి, కేశవ, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న గుడ్లూరు సర్పంచ్ పాలకీర్తి శంకర్

### ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో చేరిక -పార్టీలో చేరిన మరో 10 కుటుంబాలు

















**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిబద్ధత, అభివృద్ధి, ప్రజాసంక్షేమం పట్ల ఆయన చూపిస్తున్న శ్రద్ధ, పార్టీ శ్రేణులను కాపాడుకుంటున్న తీరుపట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కూడా ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటిస్తున్నారు. వైసీపీ మద్దతుతో గెలిచిన గుడ్లూరు మండలంలోని కర్లపాలెం, చినలాటరిపి సర్పంచులు, ఎమ్మెల్యే నాగేశ్వరరావు పై నమ్మకంతో ఇప్పటికే సైకిల్ ఎక్కేశారు. వారి బాటలోనే మరో వైసీపీ సర్పంచ్ పాలకీర్తి శంకర్ (గుడ్లూరు), బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరారు. సర్పంచ్ తోపాటు 3వ వార్డు మెంబర్ పాలకీర్తి మురళి, పాలకీర్తి బ్రహ్మయ్య, రాజశేఖర్, సురేష్, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, పేరం సుబ్బారావు, వెంకటేశ్వర్లు, పెదవెంకటేశ్వర్లు, దేవరకొండ చిన్న వెంకయ్య, చినలాటరిపి గ్రామానికి చెందిన మొగిలి ఆంజనేయులు కూడా పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాప్రయోజనాలే తనకు ముఖ్యమని, అదే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. గుడ్లూరు గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కందుకూరు లోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి దామా వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రవణమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవయ్య, జంపాని ప్రసాద్, కోకా చిరంజీవి, చిత్తారి మల్లికార్జున, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అధికారులకు వరంగా మారిన ఇసుక అక్రమ రవాణా

### పట్టపగలే దర్జాగా అక్రమ ఇసుక రవాణా
### పట్టుకుంటారు డబ్బులు ఇస్తే వదిలేస్తారు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

ఇసుక అక్రమ రవాణా కందుకూరు పట్టణంలో అధికారులకు వరంగా మారింది. మామూళ్లు అందజేసిన ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లకు పగలు రాత్రి తేడా లేకుండా వదిలేస్తున్నారు. మామూలు ఇవ్వని వారిని అధికారులు నానా ఇబ్బందులు పెడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఇటీవల ఎక్సైజ్ సీఐ తన వాహనం ముందే ఇసుక ట్రాక్టర్ వెళుతున్న కనీసం కారు కూడా దిగకుండా ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇదేమిటని పాత్రికేయులు ప్రశ్నించగా అది దువ్వ ఇసుక అని తెలివిగా సమాధానం చెబుతున్నారు. కనీసం కారు కూడా దిగకుండా దువ్వ ఇసుక అని మీరు ఎలా చెప్పగలరు అని అనగా దానికి సీఐ దగ్గర సమాధానం లేదు. అనంతరం పాలూరు దొండపాడు రిచ్ లో రూరల్ ఎస్సై కందకాలు తీయించగా పోలీసులు ఇటు రాగానే ఇసుక అక్రమ రవాణా దారులు వెంటనే వాటిని పూడ్చివేశారు. ఇసుకాసురులు ఎంతలా బరితెగించారో దీనిని బట్టి అర్థమవుతుంది. అలాగే బుధవారం పట్టపగలు పోతురాజు మిట్ట వద్ద ఇసుక ట్రాక్టర్ ను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంచకుండా పక్కనే ఉన్న సందులో ట్రాక్టర్ ను ఉంచారు. ఇంతలో ట్రాక్టర్ సంబంధిత చోటామోటా నాయకులు బేరమాడి కొంత సొమ్మును పోలీసులకు ముట్టజెప్పడంతో ట్రాక్టర్ ను వెంటనే వదిలేసినట్లు విమర్శలు వస్తున్నాయి. ఇటీవల స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పోలీసులను, ఎక్సైజ్ అధికారులను ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలనే భేఖాతర్ చేస్తున్నారని విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. అయితే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా నవ్విపోదురు గాక మాకేటి సి... అన్న చందంగా ఆమ్యామ్యాలు తీసుకొని దగ్గరుండి ఇసుక అక్రమ రవాణాకు అధికారులు సహకరిస్తున్నారు. దీంతో ఇసుకాసురులు వ్యాపారం మూడు టిప్పర్లు ఆరు ట్రాక్టర్లు అన్న చందంగా సాఫీగా జరిగిపోతుంది.

## డిజిటల్ మూల్యాంకనానికి కళాశాలల యాజమాన్యాలు సిద్ధం కావాలి...

### ఏ.కే.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి..






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,7**

విద్యారంగములో నూతన సంస్కరణలు ప్రారంభమైన తరుణంలో అన్ని కళాశాలల యాజమాన్యాలు డిజిటల్ మూల్యాంకనానికి సిద్ధం కావాలని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో జరిగిన బి.ఎడ్ కళాశాలల యాజమాన్యాలు ,ప్రిన్సిపాల్స్ సమావేశములో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. భారత దేశములో ఆంగ్ల విద్యా విధానం కొనసాగుతుందని దానికి అనుగుణంగా మార్చాల్సిన అవసరముందని అన్నారు. దేశములో నైతిక విద్య పట్ల విలువలు అధికమని ఆకారణంగానే నేరాలు తక్కువని తెలిపారు. దేశములో ఉద్యోగాలకు,డిగ్రీలకు సంభందాలు ఉన్నాయని అయితే ప్రస్తుతం తగ్గిపోతుందని,నైపుణ్యమే కొలమానంగా మారుతుందని ప్రొఫెసర్ మూర్తి పేర్కొన్నారు.ప్రపంచంలో నిరంతర మూల్యాంకనం ప్రారంభమైందని, నూతన కోర్సు లకు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం లో నూతన కోర్సులు ప్రారంభించబోతు న్నామని, కళాశాలలు కూడా అందుకు తగు విధముగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీన్. డా. వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి కళాశాలల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని, అందుకు కళాశాలలన్ని సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమములో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, సి.ఈ డాక్టర్ కె.వి.ఎన్.రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ , ఏ.సి. ఈ. డాక్టర్ బి. పద్మజ, డి.ఓ.ఏ. డాక్టర్ సోమశేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, బి.ఎడ్. కళాశాలల ప్రతినిధులు వై. వేంకటేశ్వర రావు, కే. గుండా రెడ్డి,మార్పు. గ్రేగోరి, చంద్ర రావు, రమణా రెడ్డి, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ అమలపై స్పష్టత ఏది

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 7**

దేశ జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థత పాటించడం లేదని ఎంతో బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల విశ్వశాంతి పాఠశాల ప్రాంగణంలో బుధవారం మండల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ కల్పించాలని బిపి మండల్ కమిషన్ సిఫార్సును పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. 27% రిజర్వేషన్ బీసీలకు కేటాయిస్తూ పేర్కొంటున్న చట్టాన్ని అమలు చేయడం లోపభూయిష్ఠంగా ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో ప్రకటించిన.. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తో బీసీల రిజర్వేషన్ కు గండిపడే అవకాశం ఉందని దానిపై స్పష్టత ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ ఎస్ పి రాజు, యువజన సంఘం అధ్యక్షుడు గోపీనాథ్,నాగుర్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దర్శి ని అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తామన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## తాగునీరు సరఫరాను పరిశీలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 7**

దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బుధవారం కురిచేడు లోని ఆర్డబ్ల్యూఎస్ వాటర్ స్కీము పంపు హౌస్ ను ఫిల్టర్ బెడ్స్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎస్సీ షేక్ మర్దన్ అలీ , ఏఈ బసవరాణి తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు ఫిల్టర్ బెడ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పైప్ లైన్లను చూసుకుంటూ అవసరమైన చోట మరమ్మత్తులు చేస్తూ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులు కోరారు మన ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలతో పాటు ప్రకృతి దీవెనలు కూడా ఉన్నాయన్నారు పుష్కలంగా వర్షాలు, డ్యాములు నిండా నీరు సకాలంలో సాగరకు సాగునీరు తాగునీరు ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో వచ్చిన మన కూటమి ప్రభుత్వానికి ప్రకృతి కూడా కరుణ చూపిందన్నారు. మంచి చేయాలని లక్ష్యంతో ఇప్పటికే రైతుల కోసం వ్యవసాయం అభివృద్ధి కోసం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చంనాయుడు ముందస్తు ప్రణాళికలతో అధికారులను అప్రమత్తం చేశారు. దర్శి ప్రాంతానికి తాగునీరు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటికే సాగర్ ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నింపుకుంటున్నామని ఇది శుభ పరిణామంగా డాక్టర్ లక్ష్మి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజాహిత పథకాలు ప్రజలకు దరి చేర్చడం సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకొని తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని కోరారు. మన చంద్రబాబు పాలనలో ప్రజాహిత ప్రభుత్వంగా పుష్కలంగా వర్షాలు డ్యాములు నిండా నీరు రావడం ఒక శుభ పరిణామం ముఖ్యంగా కాల్వ చివరి భూములుగా ఉన్న దర్శి ప్రాంతం మెట్ట ప్రాంతం ఇలాంటి ప్రాంతంలో పుష్కలంగా వర్షాలు, డ్యాములు నిండా నీరు ఉండడం సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ప్రజలు ఆనందంగా ఉండడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. దర్శి ప్రజల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు శ్వాసిత తాగునీటి అవసరాలు తీర్చేందుకు సాగునీటి కష్టాలు లేకుండా రైతుకు మేలు జరిగేందుకు ప్రణాళికాబద్ధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిన్న మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తో దర్శి అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. పారిశ్రామిక అభివృద్ధి, విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా కురిచేడు, దొనకొండ ప్రాంతాలలో ఉపాధి కల్పన తాళ్లూరు వంటి ప్రాంతాల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు దర్శి పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడం రోడ్లు, డ్రైన్లు నిర్మాణాల కోసం నిరంతరం పాటు పడతానని ముఖ్యమంత్రి కి తెలియజేశాను అందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా దర్శి అభివృద్ధికి అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని హామీ ఇవ్వడం ఒక శుభ పరిణామంగా తెలియజేస్తున్నాను. దర్శిని రాబోయే 5 ఏళ్లలో మార్గదర్శక తీర్చిదిద్ది అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తానని హామీ ఇస్తున్నాను. అయితే కొందరు వైసీపీ నేతలు 50 రోజుల కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ప్రజా సంక్షేమం అభివృద్ధిని చూసి తట్టుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారు గత ఐదేళ్ల వైసిపి పాలనలో సాగర్ డ్యాంలో నీళ్లు ఉన్నప్పటికీ తెలంగాణకు నీటిని అమ్ముకొని రైతాంగానికి సాగునీరు లేకుండా, పట్టణాలలో తాగునీరు లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మనం చూసాం. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి దాచుకోవడం దోచుకోవడంతో పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి ప్రజలు గెలిచారు ప్రజల ను గెలిపించాల్సిన బాధ్యత నేను తీసుకుంటున్నాను. ప్రజల సమస్యలకు నేను జవాబుదారీగా ఉండి ప్రజల కోసం పని చేస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఈ సందర్భంగా తెలిపారు.

## పొదిలి మండల తహసిల్దార్‌ను కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 7**

పొదిలి మండల తహసిల్దార్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎం.వి.కృష్ణారెడ్డిని బుధవారం నాడు మండల దేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డిని శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు తహసిల్దార్ కృష్ణారెడ్డిని కలిసిన వారిలో మండల దేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, షేక్ గౌస్ బాషా తదితరులు ఉన్నారు.

## గిద్దలూరు తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎం. ఆంజనేయ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 7**



గిద్దలూరు తహాశిల్దార్ గా ఎం అంజనేయ రెడ్డి బుధవారం నాడు బాధ్యతలను స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయనకు ముందుగా రెవెన్యూ సిబ్బంది శాలువా, పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు.

## ఎంపీడీవో ఊహారాణిని సత్కరిస్తున్న ఎంపీటి సి తదితరులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 7**

భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారినిగా బాధ్యతలు చేపట్టిన తురక ఊహారాణిని పలువురు ప్రజాప్రతినిధులు బుధ వారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి పూల బొకేలుఅందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టిప్రోలు మండల పరిధిలోని గ్రామసీమ ల అభివృద్ధికి తోడ్పాటునందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,కొమ్ము జోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్

## సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎస్వీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కమిటీ

**కావలి పెన్ పవర్ ఆగస్టు 7**



కావలి పట్టణంలో కార్యాలయంలో బుధవారం జర్నలిస్టుల సంక్షేమం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటామని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గాదంశెట్టి శేఖర్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కావలి లో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఏదైనా సమస్య మీద పోరాటం చేసినప్పుడు సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని జర్నలిస్టులు ఐక్య ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జనరల్ సెక్రెటరీ , నిరంతరం జర్నలిస్టుల శ్రేయస్సు కోసం యూనియన్ పాటుపడుతుందని అన్నారు. సభ్యత నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే మరి కొన్ని రోజుల్లోనే నెల్లూరు జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన పాటి చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, పలువురు జర్నలిస్టులు పాల్గొని నూతనంగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులు జె. మార్కస్, గోవిందు, సంజీవరెడ్డి, సుబ్బరాయుడు, అరవింద్, జేమ్స్ జైరాజ్, ఎస్.కే అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

# బారసాల కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ ఆగస్టు 7**

కావలి పట్టణం పాతూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మాజీ బీసీ సెల్ నాయకులు బొంత శ్రీనివాస్ యాదవ్ మనవరాలు, సుమాంజలి – జగదీష్ దంపతుల కుమార్తె బారసాల కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. పాతూరుకు విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మనోహర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలి మండల తహసిల్దార్‌ను కలసిన

# తెలుగుదేశం నాయకులు

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 7**

పొదిలి మండల తహసీల్దారుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎం.వి.కృష్ణారెడ్డిని బుధవారం నాడు మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డిని శాలువా, పూలదండతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు అలాగే మండలంలోని పలు రెవెన్యూ సమస్యలను కూడా తహసిల్దార్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు అందుకు సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ కృష్ణారెడ్డి రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు తాను గట్టి కృషి చేస్తానని చెప్పారు తహసిల్దార్ ను కలసిన వారిలో మండల దేశం నాయకులు వై వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు కూడా ఉన్నారు.



## ఎన్నికలు జరిగి మూడు నెలలు అవుతున్న బకాయిలు అందక వీడియో గ్రాఫర్ల ఆవేదన

### కలెక్టర్ కు వినతిపత్రం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 7**

2024 జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గిద్దలూరు లో ఎన్నికల విధులకు వీడియో తీసిన; వీడియో గ్రాఫర్లకు;; రావలసిన బకాయిలను ఇంకా ప్రభుత్వం నుండి పూర్తిగా అందలేదని జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రఫీ నాయకులు, గిద్దలూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు, ఎన్నికల విధులు నిర్వహించిన ఫోటోగ్రాఫర్లు అందరూ ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను కలసి తమకు రావలసిన బకాయిలను త్వరగా ఇప్పించవలసిందిగా; కలెక్టర్ కు విన్నవించుకుంటూ వినతి పత్రాన్ని అందజేశారు.

## జనసేన సభ్యత్వంలో ముందు నిలిచిన దాసరికి అభినందన



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 7**

రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు 2024 సంవత్సరం నాల్గవ దశ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞంలో భాగంగా జూలై 18 నుండి ప్రారంభమై ఆగస్టు 5 వరకు నిర్విరామంగా జరిగిందని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్ అన్నారు.బుధవారం భట్టిప్రోలు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కొల్లూరు మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య 500 ప్లస్ కాగా,పెరవలి పాలెం కు చెందిన దాసరి రమేష్ 500 ప్లస్ అయ్యారని, కుచ్చెర్లపాడు గ్రామానికి చెందిన గాజుల తిరుమలరావు 200 ప్లస్ లో నిలిచారని ఈ ముగ్గురిని జిల్లా అధ్యక్షులు అభినందించారని రాజేష్ తెలిపారు.


## మద్రిపూడి తహసిల్దార్‌ను కలసిన ఎస్సీ సంఘాల నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 7**

మద్రిపూడి మండల తాసిల్దార్ గా సోమవారం నాడు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జ్వాలా నరసింహారావును బుధవారం నాడు మండల ఎస్సీ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహారావును చాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు తాసిల్దార్ను కలసిన వారిలో జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ తో పాటు పలువురు ఎస్సీ సంఘాలకు చెందిన నాయకులు కూడా ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కమిషనర్ చంద్రశేఖర రెడ్డి



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 7**

పొదిలి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధపు కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తూ అకాల మరణం చెందిన గడ్డం చిన్న మస్తాన్ అనే వ్యక్తి కుటుంబానికి మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు బుధవారం నాడు పారిశుద్ధపు కార్మికుడి ఇంటికి వెళ్లిన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అలాగే మృతుడి అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా ఆ నగదును మృతుడి భార్యకు అందజేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలను ప్రారంభించిన శాసనసభ్యులు కావ్య



కావలి పెన్ పవర్ ఆగస్టు7

కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ వార్డు రెండులు బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్కే మోడ్రన్ ఆయుర్వేద వైద్యశాలను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. ప్రారంభంలోనికి విచ్చేసిన శాసనసభ్యులకు స్థానిక నాయకులు ప్రజలు వైద్యశాల యాజమాన్యం ధన స్వాగతం పలికారు అనంతరం కట్ చేసి వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### సి ఐ రామ్ నాయక్, ఎస్సై సైదు బాబు





పెన్ పవర్ పామూరు ఆగస్టు 07

ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అని సిఐ రామనాయక్ అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం బ్యాటరీ ఆటోల డ్రైవర్లు ట్రాఫిక్ పట్ల అవగాహన సదస్సు సీఐ రామనాయక్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా సిఐ రామ్ నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని వారికి హెచ్చరించారు. అతివేగం ఆటోను నడపడం, మరియు ట్రాఫిక్ వ్యూ అంతరాయం కలిగించడం , ఆటో డ్రైవర్లకు నిర్ణీత వయసు లేకుండా ఆటోలను నడిపితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఇటీవల నేరాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదు బాబు ,బ్యాటరీ ఆటో డ్రైవర్లు, ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు

## సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### –సోమరవుతు అనూరాధ



భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే కార్యకర్తలకు కొండంత అండగా నిలిచారని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనురాధ అన్నారు. బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ పార్టీ సభ్యత కార్యక్రమం మొదలుపెట్టిన నాటి నుండి పూర్తయ్యే వరకు ఒక మహా యజ్ఞం లాగా నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు అవలంభించిన తీరు అభినందనీయమన్నారు. పార్టీకి సంబంధించిన వారికి ఇటువంటి విపత్తులు జరిగిన ఆ క్రియాశీల కార్యకర్త కుటుంబానికి కేంద్ర కార్యాలయంలో రూ 5 లక్షల ప్రమాద బీమా చెక్కును పార్టీ తరపున అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి అనూరాధ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఓణీల బహుకరణ వేడుకలో పాల్గొన్న డా.గొట్టిపాటి లక్ష్మీ, డా.కడియాల లలిత్ సాగర్ దంపతులు

దొనకొండ, పెన్ పవర్ ఆగస్టు 7

నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా,,గొట్టిపాటి లక్ష్మీ – డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు దొనకొండ మండలం, పడమటి వెంకటాపురం గ్రామ టిడిపి నాయకుడు, మాజీ సర్పంచి తోట కోటేశ్వరావు – రాజమ్మ మనవరాలు కేసనపల్లి దివ్యశ్రీ ఓణీల బహుకరణ వేడుకలో పాల్గొని దివ్యశ్రీ ని ఆశీర్వదించారు. వారితో పాటు దొనకొండ మండలం లోని టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 7

గిద్దలూరు మండలం, సంజీవరాయునిపేట పంచాయతీలోని దంతెరపల్లె లో బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారికీ ఆలయ కమిటీ సభ్యులు పూజారులు, గ్రామస్థులు పూర్ణకుంభంతో వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య మేళాతాలాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఆశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చక స్వాములు స్వామి వారి తీర్థ ప్రసాదాలను నొసంగారు కాకుండా వేదపండితులు స్వామివారి శేషవస్త్రాని బహుకరించి వేదాశీస్సులు అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, నంది శ్రీను, కడియం శేషగిరి, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ పహారా మధ్య దేవుని భూములు కౌలు వేలంపాట





గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 07

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న నీలకంటేశ్వరస్వామి, వీరభద్రస్వామి, వేణుగోపాలస్వామి భూములకు సంబంధించి మూడు సంవత్సరాల కౌలుకు వేలంపాటను శివాలయం సమీపంలో ఉన్న గంగమ్మ–బంగారమ్మ గుడిలో బుధవారం నిర్వహించారు. ఈ వేలంపాట ఆలయ ఈఓ పీ.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా సూపర్వైజర్ ఏ.అన్నమ్మ పాల్గొన్నారు. గత కొన్ని రోజుల క్రితం నిర్వహించిన వేలంపాటలో వీరభద్రస్వామికి సంబంధించి భూములు పూర్తిగా వేలంపాటలో పాడుకోగా, నీలకంటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి కి చెందిన కొన్ని భూములను వేలంపాటలో కౌలు రైతులు పాడుకోగా, మిగిలిన భూములు రైతుల మధ్య ఘర్షణ కారణంగా నిలిచిపోయినవి. అప్పుడు నిలిచిపోయిన నీలకంటేశ్వరస్వామి 17.01 ఎకరాలకు, వేణుగోపాలస్వామి 12.68 ఎకరాలకు వేలంపాటను పోలీసుల పహారా మధ్య నిర్వహించారు. దీనితో బుధవారం నిర్వహించిన వేలంపాట ఎటువంటి గొడవలకు తావులేకుండా సాఫీగా కొనసాగింది. దేవుని మాన్యం భూముల వేలంపాటకు పోలీసులు పహారా కాయడం గుడ్లూరు చరిత్రలో ఇదే తొలిసారి అని అక్కడి రైతులు వేలంపాట ప్రాంగణంలో చర్చించుకుంటున్నారు.

## మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, పరిటాల సురేష్





దర్శి, పెన్ పవర్ ఆగస్టు 7

పరిటాల సురేష్ దర్శి హైస్కూల్ నందు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు భాద్యతగా చదువుకోవాలి అని,మొక్కలు చిన్నప్పుడు బాగా పెంచి పెద్దయినట్లు,మీరు బాగా చదివి ఎదగాలి అని, పిల్లలకు తెలిపారు. కష్ట పడి బాగా చదవాలి అని, అప్పుడే మీరందరూ ఉన్నత స్థానాలకు వెళ్తారు అని అన్నారు.ఆశయం పెట్టి చదవాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలను,పెంచడం అలవాటుగా చేసుకోవాలి .ప్రకృతి రక్షించడం మన మందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమము హెడ్ మాస్టర్ ఖాదర్ మస్తాన్ వలీ, కీర్తి,కబీర్ ,కె. పద్మావతి,కె. లక్ష్మి రాజ్యం,మంజుల,ఆ. శ్రీదేవి,కె. అను రాధ,ఆ. ప్రమీల,ప్. విజయ,విజయలక్ష్మి,కె. నాగ జ్యోతి, హేమలత,టీచర్స్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అర్హులైన కౌలు రైతులందరికీ సీసీఆర్ సి కార్డులు అందజేయాలి

### కొమరోలు మండలానికి 950 సిసిఆర్సి కార్డులు కేటాయింపు –ఇప్పటివరకు 55 కార్డులు పంపిణీ


### సిసిఆర్సి కార్డుల పంపిణీ. కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి –కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు



కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 7

కొమరోలు మండలంలో అర్హత ఉన్న కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు మంజూరు చేయాలని కొమరోలు తాసిల్దారు మల్లికార్జున నాయుడు కోరారు. సిసిఆర్సి కార్డుల మంజూరు ,కౌలు రైతుల గుర్తింపు, సిసిఆర్సి కార్డులో పై అవగాహన తదితర అంశాలపై బుధవారం కొమరోలు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు .ఆ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కొమరోలు మండలానికి 950 సిసిఆర్సి కార్డులు కేటాయించారని, వాటిలో ఇప్పటివరకు 555 కార్డులు మాత్రమే కౌలు రైతులకు పంపిణీ చేశామన్నారు. మిగిలిన కార్డులను కూడా కౌలు రైతులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన కోరారు. సిసిఆర్సి కార్డులపై కౌలు రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ,సిసి ఆర్ సి కార్డుల వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం ద్వారా పొందే పథకాలను వారికి వివరించాలని ఆయన కోరారు. నూరు శాతం సిసిఆర్సి కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం, మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ, వీఆర్వోలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ,పట్టు పరిశ్రమ శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## అటవీ యేతర ప్రాంతంలో చెట్లు పెంపకం పై అవగాహన కార్యక్రమం





పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 7

భారతదేశంలోని అటవీ యేతర ప్రాంతంలో చెట్ల పెంపక కార్యక్రమం పెద్ద బొమ్మలపురం గ్రామంలో అవగాహన మరియు శిక్షణ సదస్సు రైతులకు ఆగస్టు 7 న ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా రైతులకు ఆగ్రోఫారెస్ట్రీ మీద అవగాహన మరియు శిక్షణ సదస్సు లో వివిధమైన మొక్కలు ఎలా నాటాలి, అడవి జాతి మొక్కలు అలానే ఉద్యానవన మొక్కలను అగ్రికల్చర్ భూమి లో ఎలా నాటితే దాని వల్ల వచ్చే ఉపయోగాలను రైతులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ కె.నీల నాయక్ గారు మరియు ట్రీస్ ఔట్సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా(పీవోఎఫ్ఎల్) ప్రోగ్రాం స్టేటే అసోసియేట్ ప్రతాప్ గారి నేతృత్వంలో జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యాన అధికారి పి.ఆది రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతు ఆగ్రో ఫారెస్ట్ గురించి విలువైన సమాచారాన్ని రైతులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది రైతులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం







పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 7:

గత వైకాపా ప్రభుత్వంలో డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మా హక్కులను కాలరాశి మాకు సమాంతరంగా ఎండియు వ్యవస్థను తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా 29,500 మంది డీలర్ల పొట్ట గొట్టినారు.2014 ఎలక్షన్ ముందు మా రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు కూటమికి మద్దతు పలికి కూటమి విజయానికి కృషి చేసినారు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు %ఖఈఏ% వ్యవస్థలో అనేక లోపాలు ఉన్న కారణంగా ఆ వ్యవస్థను రద్దుచేసి రాబోయే కాలంలో మరల డీలర్ల చేత అన్ని సరుకులు పంపిణీ చేయించే విధంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. కూటమిలోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి ఆనాడు మేనిఫెస్టోలో డీలర్ల సమస్యలను పెట్టడం జరిగింది. దానికి అనుగుణంగా డీలర్లకు మంచి చేయుటకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈరోజు చంద్రబాబు నాయుడు డీలర్లకు మంచి చేయాలని ఆలోచనతో ఈ వ్యవస్థకు ఊపిరి పోస్తున్నారు. బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురందరేశ్వరి, నాదెండ్ల మనోహర్, దివిలీల మాధవరావు కుబాపట్ల జిల్లా రేషన్ డీలర్ల కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరువెంకటేశ్వరరావు, గుంటూరు వెంకటేశ్వర్లు ముఖ్య సలహాదారుడు, ఎన్. నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్, ఏ. సురేష్, కె. అంకమ్మ, లక్ష్మీనారాయణ, సుధాకర్, సుబ్బయ్య, జి. దుర్గ తదితర డీలర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్ తమీమ్ అన్సారీయ గిద్దలూరులో సుడి గాలి పర్యటన

అన్ని ఆకస్మిక తనికీలే -ఎస్సి కాలేజీ హాస్టళ్లలో భోజన సమయంలో వార్డెన్ లేక పోవటంతో అసహనం

వంటలను రుచి చూసిన కలెక్టర్ -వైద్యశాల ఆకస్మిక తనిఖీ అన్ని వార్డుల పరిశీలన

రోగులతో మాట్లాడి వైద్య సేవల పై ఆరతీసిన కలెక్టర్

వైద్య శాల భవనం పూర్తిస్థాయిలో పూర్తికాకున్నా ఎందుకు స్వాధీనం చేసుకున్నారని ప్రశ్నించిన కలెక్టర్

అప్పటి పరిస్థితులు వివరించిన వైద్యశాల సూపరింటెండెంట్ సూరిబాబు -గురుకుల పాఠశాల లో విద్యార్థుల ను ప్రశ్నలడిగిన కలెక్టర్











**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 7**

ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయ్ గిద్దలూరు లో సుడిగాలి పర్యటన చేశారు. ఆమె పర్యటన లో భాగంగా సిరి కల్చర్ హార్టీ కల్చర్ ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎస్సి బాలుర కాలేజీ హాస్టల్ గిరిజన గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిద్దలూరు చేరుకున్న కలెక్టర్ అమీమ్ అన్సారీయ గిద్దలూరు నంద్యాల రోడ్డు లో గల హార్టీ కల్చర్ కలెక్షన్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఆ సమయం లో రైతులు నుండి సేకరించిన చిక్కుల్ల ను కూలీలు గ్రేడింగ్ చేస్తుండగా పరిశీలించారు. అక్కడ కూలీలకు రోజు వారీ కూలి ఎంత అని ఏ మోతాదులో సేకరణ చేస్తారని ఏ ప్రాంతాలకు ఎగుమతి అవుతాయో అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఏ ప్రాంతాల నుండి వస్తారు వారి ప్రయాణం వసతులను భోజన వసతుల ను అడిగి తేలుసుకున్నారు. సేకరించిన సరుకు కు ఏ మాత్రం రేటు చెల్లిస్తారని ఇదే సరుకు బహిరంగ మార్కెట్ లో ఎంత పలుకుతుంది అని అడిగి తెలుసుకున్నారు. కూలీలతో మాట్లాడుతూ రోజు వారీ కూలి ఎంత అని ప్రశ్నిచగా రోజు కు 300 రూపాయల వరకు కూలి చెల్లిస్తారని ప్రయాణ ఖర్చులు వారే భరిస్తారని తెలిపారు అనంతరం అదే ప్రాంతంలో ఉన్న సిరి కల్చర్ ఫారం ను ఆమె పరిశీలించారు. మల్బరీ మొక్కలను ఎక్కడ నుండి తెచ్చి నాటుతారని పట్టు పురుగుల కు ఫీడింగ్ ఎట్లా ఇస్తారని పట్టు పరిశ్రమ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. సిరి కల్చర్ ఫారం లో ఆమె నర్సరీ ని పరిశీలించి అనంతరం పట్టు పురుగుల కేంద్రం లో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించి పట్టు పురుగుల పోషణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పట్టు పురుగుల్ పెంపకం యంత్రాల ను పరిశీలించారు. అనంతరం అదే నంద్యాల రోడ్డు లో ని టిడ్కో గృహ సముదాయాల ను పరిశీలించారు. ఎన్ని గృహాల ను నిర్మి%ళి%చారని ఎన్ని అసంపూర్తిగా ఉన్నాయని విద్యుత్ సరఫరా నీటి సరఫరా గురించి అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడ్కో గృహాల్లో ని కొన్ని గృహాల ను ఆమె పరిశీలించి వసతుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ మిగతా గృహాల ను త్వరితగతిన పూర్తి చేసి లబ్ది దారులకు అంద చేసే విధం గా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ముండ్లపాడు రోడ్డు లో గల ప్రభుత్వ ఏరియా వైద్యశాల్ ను కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భం గా వైద్యశాల సూపరింటెండెంట్ సూరి బాబు తో వైద్యశాల పూర్తి స్థాయిలో పూర్తి కాకుండానే ఎట్లా స్వాధీనం చేసుకున్నారని ప్రశ్నించారు డాక్టర్ సూరి బాబు జావాబిస్తూ నాటి పరిస్థితులు ను బట్టి భవనాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చిందని వివరించారు. అనంతరం వైద్యశాల లో ని ప్రసూతి వార్డు ల నుఆమే పరిశీలించి అందులో ప్రసవించిన మహిళల తో ఆప్యాయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ప్రత్యేకంగా రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవ ల పై ఆరా తీసి ఆయా వార్డుల్లోని రిజిస్టర్ ను పరిశీలించారు. అదే వైద్యశాలలో గత రెండు రోజుల క్రితం ప్రారంభించిన డయాలిసిస్ సెంటర్ ను కూడా ఆమె పరిశీలించారు. వైద్య శాల లో కొన్ని విభాగాల్లో స్టాఫ్ కొరత ల ను కొందరు కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్లారు. కాకుండా వైద్య శాల పక్కన ఉన్న ఎస్సి బాలుర కాలేజ్ హాస్టల్ ను తనిఖీ చేశారు. ఆ సమయంలో వార్డెన్ లేకపోవడంతో కొంత ఆసహనం వ్యక్తం చేశారు. బుధవారం నాటి మెనూ వివరాల ను అక్కడి పని వాళ్ళను అడిగి తెలుసుకుని వంట ల ను పరిశీలించి భోజనం చేసి రుచుల ను చూసారు. కాకుండా అక్కడ నివాసం ఉంటున్న విద్యార్థుల తో మాట్లాడి సమస్య ల ను అడిగి తెలుసుకున్నారు. నంద్యాల ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల నుండి వచ్చి ఈ హాస్టల్ లో ఉంటూ వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్నామని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం ముండ్లపాడు రోడ్డు లో ని గిరిజన గురుకుల పాఠశాల ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లాస్ రూమ్ కి వెళ్లి టీచర్ల బోధన ను పరిశీలించి విద్యార్థు నుండి ప్రశ్నల కు జవాబులు రాబట్టారు. గురుకుల పాఠశాలలో ని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గిద్దలూరు తహాశీల్దార్ ఎం ఆంజనేయ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

### చివరిరోజు రాళ్లపాడులో ఘనంగా నిర్వహణ




**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 07**

ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు-2 సెక్టారు పరిధి, బసిరెడ్డిపాలెం సచివాలయం రాళ్లపాడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్, సూపర్వైజర్ కె.కామేశ్వరి పాల్గొని, గర్భవతులకు, బాలింతలకు, ఇతర తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. పుట్టిన బిడ్డలకు;తల్లిపాలను;ఇవ్వడం ద్వారా;సంపూర్ణ;పోషకాలు అందుతాయని, శిశువులు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని, నవజాత శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందని అన్నారు. తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారం అని, మరే ఇతరపాలు తల్లిపాలకు సరిరావన్నారు. కాబట్టి తల్లిపాలను తక్కువగా చూడవద్దని, బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనంద కరమైన జీవితాన్ని తల్లిపాల ద్వారా ఇవ్వండని, ప్రతి బిడ్డకూ తల్లిపాలు అందేలా చేయడమే మన సంకల్పం అని ఆమె అన్నారు. పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇప్పించాలని, 6 నెలలు వరకు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యమని అన్నారు., తల్లిపాలు త్రాగడం వలన శిశువును న్యుమోనియా మరియు అతిసార వ్యాధినుండి కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యణమలమంద శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, చంద్రశేఖర్, టీచర్లు శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్ శారమ్మ, ఎం.ఎల్.హెచ్.పీ ఎన్. మనీషా, అంగన్వాడీ కార్యకర్తలు ఏ.గీత, సీహెచ్. మీనా, జీ.చిన్నమ్మాయి, బీ.ఝాన్సీ, ఆశాకార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన దర్శి నియోజకవర్గ తహసీల్దార్లు



**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 7**

టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ని నియోజకవర్గం లోని దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు తహసీల్దార్లు శ్రావణకుమార్, రజని, రామాదేవి, లక్ష్మీనారాయణ, శింగారావు మర్యాదపూర్వకంగా కలిసారు. డా,,లక్ష్మి తో పాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారవు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిష్కరించాలి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యల పట్ల మానవతతో వ్యవహరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మి నియోజకవర్గం లోని ఎమ్మార్వోలను కోరారు. ముఖ్యంగా రెవిన్యూ అధికారులు కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల సానుకూలంగా వ్యవహరించి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రభుత్వం ప్రజలు మధ్య అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని ఆమె కోరారు. రాజకీయాలకతీతంగా న్యాయమైన చట్టబద్ధమైన ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని కోరారు కార్యాలయాల చుట్టూ దయచేసి ప్రజలను తిప్పుకోవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళలు, పెద్దలు వృద్ధుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. ప్రజల కోసం అవసరమైతే వారి పనులు కోసం నేను కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి స్వయంగా ప్రజల తరఫున నిలబడతానని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వోలం బృందం ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి వర్యుల అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వంలో మేము సైతం అంటూ ప్రజల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పాఠశాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 7**

కొనకనమిట్ల మండలంలో పాఠశాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎంఈఓ డాంగే షరీఫ్,ఎస్.ఐ మాధవరావు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని అన్ని పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ డాంగే షరీఫ్ మాట్లాడుతూ...నేడు జరగబోయే పాఠశాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని,ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. అనంతరం ఎస్.ఐ మాధవరావు మాట్లాడుతూ...పాఠశాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని,ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అల్లర్లకు పాల్పడిన, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీస్ లకు తెలియచేయాలని ఎస్.ఐ మాధవరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 నరసింహారావు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## షెడ్ నెట్ నర్సరీలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా

నాణ్యమైన ఎరువులను ఉపయోగించాలి ,

సస్యరక్షణకు తగు చర్యలు తీసుకోవాలి.

రైతులకు నాణ్యమైన నారును పంపిణీ చేసి రసీదులు ఇవ్వాలి.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

తాటిచెర్ల మోటు లో గల నర్సరీలను తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా.




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 7**

నర్సరీల పెంపకంలో నిర్వాహకులు నాణ్యమైన ఎరువులను వినియోగిస్తూ సస్యరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశించారు. బుధవారం ఒంగోలు నుంచి గిద్దలూరు కు వెళుతున్న జిల్లా కలెక్టర్ మార్గమధ్యంలోని కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సమీపంలో కొద్దిసేపు ఆగి షెడ్ నెట్ నర్సరీలను తనిఖీ చేసి పరిశీలించారు. ఆ సందర్భంగా ఆమె నర్సరీ నిర్వాహకులతో మాట్లాడుతూ నర్సరీల పెంపకం దారులు లైసెన్సులు కలిగి ఉండాలని, నర్సరీల పెంపకంలో నాణ్యమైన ఎరువులు వినియోగించాలని ,సస్యరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నారు కొనుగోలు చేసే రైతులకు నాణ్యమైన నారు అందించడమే కాకుండా అందుకు సంబంధించిన రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని ఆమె కోరారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని నిర్వాహకులపై తగు చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు . ఆ కార్యక్రమంలో గిద్దలూరు వ్యవసాయ శాఖ ఏడిఏ బాలాజీ నాయక్, ఉద్యానవన శాఖ అధికారిని విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు గ్రూపుల్లో ఇంకా వైసీపీ నాయకుల పెత్తనమేనా?



**పలమనేరు ఆగస్టు 07, (పెన్ పవర్)**

వెలుగు గ్రూపుల్లో ఇంకా వైసీపీనాయకుల పెత్తనమేనా ? అని చిన్నేపల్లి గ్రామ మహిళలు అధికారుల వద్ద వాపోయారు. పెద్ద పంజాని మండలంలోని చలమంగళం పంచాయతీ చిన్నేపల్లి గ్రామంలో సుమారు 26 గ్రూపులకు సంబంధించిన డ్వాక్రా మహిళలు రెండు సంవత్సరములకు ఒకసారి వివో లీడర్లను ఎన్నుకుంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని అన్ని గ్రూపులలోని మహిళలు సమావేశంగా ఏర్పడగా చిన్నేపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గత ఐదు సంవత్సరములుగా వివో లీడర్లు మావాల్లే, ఉన్నారని కావున మేమే ఉంటామని గొడవలు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం మారినా ఇంకా వైసీపీనాయకుల ఆధిపత్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు. దీంతో గ్రామంలోని 26 గ్రూపులకు చెందిన మహిళలు మంగళవారం వెలుగు ఆఫీస్ వద్దకు వచ్చి ఏపీఎం కృష్ణప్పకు మరియు సిసి సుగుణమ్మకు విన్నవించారు. గతంలో చలామణి అయిన వివో లీడర్లు తమకు వద్దని ఇప్పుడు కొత్త వివో లీడర్లు ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వెలుగు ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. ఇందుకు స్పందించిన అధికారులు మరియు సిబ్బంది వెంటనే సమావేశం ఏర్పాటుచేసి కొత్త వీవో లీడర్లను ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీంతో సంతృప్తి చెందిన మహిళలు వెనుతిరిగారు.

## నూతన తహశీల్దార్‌గా ఆవుల సురేష్ బాధ్యతలు స్వీకరణ



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 7**

కొనకనమిట్ల మండల నూతన తహశీల్దార్ గా ఆవుల సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన కనిగిరిలో తహశీల్దార్ విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలలో భాగంగా కొనకనమిట్ల తహశీల్దార్ గా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మండలంలో ఏవైనా భూ సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలిసి ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని సూచించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## మూడవ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 7**

పరమ పవిత్రమైన మాసం శ్రావణమాసమని, జగన్మాత అయిన అమ్మని ఆరాధించే విశేషమైన పర్వదినాలని శుక్రవారం శుభ కమిటీ నిర్వాహకురాలు అరుణకుమారి తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా భట్టిప్రోలు గ్రామంలోని శుక్ర వారోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో బుధవారం తూనుగుంట్ల సురేష్ కుమార్-రోజారాణి స్వగృహంలో శ్రావణ మాస మూడవరోజు పూజలు నిర్వహించారు.అరుణ కుమారి మాట్లాడుతూ నెల రోజులు ఇంటింటా మూక పంచశతి నందలి మొదటి భాగమైన ఆర్యా శతకము మరియు శ్రావణమాసం అంటే మహాలక్ష్మి ఆరాధన కనుక కనకధారా, అంతేకాక శ్రవణా నక్షత్రముతో కూడినది శ్రావణమాసం,శ్రవణా నక్షత్రము విష్ణు స్వరూపమైన వెంకటేశ్వర స్వామి వారి నక్షత్రం కనుక అచ్యుతాష్టకము, మూక పంచశతి కి మూలమైన అమ్మ కంచి కామాక్షమ్మ. కనుక శివ ఆరాధనగా రుద్ర కవచము పారాయణం అందులో భాగంగా గణపతి పూజ, మరియు కంచి కామాక్షమ్మ అర్చన మరియు సత్సంగము నిర్వహించారన్నారు. ఆరాధన వల్ల మనలో ఉన్న గ్రహదోషాలు తొలగిపోతాయని, కోరిన వారి కోరికలు తీర్చే తల్లి కామాక్షమ్మఅన్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని, చక్కని పంటలు పండాలని,అందరూ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని కోరుకుంటూ శుక్ర వారోత్సవ కమిటీ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అరుణ కుమారి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో నిర్వాహకులు మాటూరు స్వరూపారాణి, మద్దుల నళిని, మానేపల్లి శైలజా కుమారి, మాటూరు గృహలక్ష్మి, తూనుగుంట నాగమణి, తూనుగుంట్ల మానస లక్ష్మి మరియు కమిటీ సభ్యులందరూ పాల్గొని పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అధైర్య పడవద్దు.. అండగా ఉంటా..

### చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య






**చీరాల,ఆగస్టు 07,పెన్ పవర్**

అధైర్య పడవద్దు.., అండగా ఉంటానని, హత్య కు గురైన ఆరిఫ్ కుటుంబ సభ్యులకు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య భరోసా కల్పిం చి, ధైర్యం చెప్పారు. చీరాల ఏరియా హాస్పిటల్ నందు, చీరాల మండల పరిధిలోని, ఈపూరుపాలెం పంచాయితీ, యూసుఫ్ నగర్ కు చెందిన సయ్యద్ అమర్ ఆరిఫ్ మృత దేహాన్ని, ఎమ్మెల్యే కొండయ్య సందర్శించి, కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. సంఘటన గురించి సీఐ సోమశేఖ ర్ ని, ఎమ్మెల్యే కొండయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. దోషు ల్ని తక్షణమే అరెస్ట్ చేసి, శాఖా పరమైన చర్యలు తీసుకోవాల ని, నియోజక వర్గంలో శాంతి భద్రతలను పర్యవేక్షించాలని, ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుం డా, కఠిన చర్యలు తీసుకోవాల ని పోలీస్ శాఖను ఆదేశించా రు. మృతుని కుటుంబ సభ్యు లను, పరామర్శించి ఓదార్చా రు. ఖచ్చితంగా న్యాయం జరి గేలా చూస్తానని హామీ ఇచ్చా రు. ఎమ్మెల్యే కొండయ్య వెంట టీడీపీ సీనియర్ నాయకురా లు డాక్టర్ సజ్జా హేమలత, టీడీపీ నాయకులు, అధికారు లు తదితరులు ఉన్నారు.

## మారేడుపల్లె సచివాలయంలో రాష్ట్రపాలకుల చిత్రపటాల ఏర్పాటు

**పలమనేరు ఆగస్టు 07, (పెన్ పవర్)**

గంగవరం పంచాయతీ మారేడుపల్లి సచివాలయం నందు బుధవారం రాష్ట్ర పాలకుల చిత్రపటాలను మండల టీడీపీ నాయకులు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఫోటోలను సచివాలయ ఉద్యోగుల చేతికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పంచాయతీ అధ్యక్షులు ఆనంద,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రవి, నాయకులు శ్రీనివాసులు, రమేష్, కుమార్,చరణ్,రఘు, సునీల్,నాగేంద్ర, సురేంద్ర తదితరులు పొల్గొన్నారు.



# భూదాహంతోనే పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ బొమ్మలు

### మూడు పూటలా పేదవాడి ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లలో ఏర్పాట్లు...

### చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనాలను పరిశీలించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 07:**

అంతులేని భూదాహంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల ఆస్తుల పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకున్నారని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిచేస్తోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాస్ పుస్తకాలు ఎవరి భూములు వారివే అన్న నమ్మకాన్ని కలిగిస్తాయని, ఆ దిశగా నిర్ణయం తీసుకున్న మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారాయన. ఇప్పటికే ఎన్నికలకు ముందుఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, తాజా నిర్ణయంతో ఇక ప్రజలంతా నిశ్చింతగా ఉండొచ్చన్నారు. అదే సమయంలో ఇచ్చిన మాట మేరకే స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడం కూడా ఎంతోమందికి మేలు చేయనుందన్నారు ప్రత్తిపాటి. బుధవారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్‌టీ సెంటర్, అడ్డరోడ్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాలను పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకలి ఎలా తీర్చాలని చంద్రబాబు గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు పెడితే, వారి ఆస్తులు ఎలా దోచుకోవాలా అని దుర్బుద్ధితో జగన్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పాస్ బుక్కులు, సర్వే రాళ్లపై తన బొమ్మలు తెచ్చారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఇచ్చిన హామీ మేరకే ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పునఃప్రారంభిస్తు న్నామని... పేదలకు మూడు పూటల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇకపై ఈ కార్యక్రమం సాగ బోతోందన్నారు ప్రత్తిపాటి. ఇలాంటి అన్న కేంద్రాల మూతతో జగన్‌రెడ్డి పైశాచికత్వం ఈ రాష్ట్ర ప్రజలకు ఐదేళ్లలో అర్థమైందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చే వరకు చిలకలూరిపేటలో సొంత నిధులతో 2అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదవాడి కడుపు కూడా నింపడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ద్వారానే 3 అన్న క్యాంటీన్లను నిర్వహించనున్నాం అని తెలిపారు ప్రత్తిపాటి. ఒక పట్టణంలో 3 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం రాష్ట్రంలో చాలా అరుదని, ఆనాడు తాను మంత్రిగా ఉన్నప్పుడు చిలకలూరిపేటకు 3 అన్న క్యాంటీన్లను తీసుకురావడం జరిగిందన్నారు. అలానే త్వరలోనే ప్రత్యేక డ్రైవ్ ద్వారా చిలకలూరిపేట పట్టణంలో మూకుమ్మడిగా ఆక్రమణలు తొలగిస్తా మన్నారు. ఏ వార్డుకు ఆ వార్డులో రోడ్లపై ఆక్రమణలకు పాల్పడ్డారో వాటిని తొలగిస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపునకు కార్యాచరణ మొదలుపెట్టామని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించుకోవాలని సూచించారు. లేకపోతే మున్సిపల్ సిబ్బందే వాటిని తొలగిస్తారన్నారు. ఈ 2, 3 రోజుల్లో అన్ని సచివాలయాల సిబ్బందికి కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏ వార్డుకు ఆ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఆక్రమణలను తొలగిస్తామని, 10 మందికి బాధ కలిగించవచ్చునేమో గానీ 90 శాతం మంది ప్రజలు సంతోషంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ఎవరెవరు రోడ్లపైకి వచ్చి ఆక్రమించుకొని ఉన్నారో వాటన్నింటినీ కూడా తీయించడంతో పాటు రోడ్లపై వాహనాలకు ఎటువంటి అసౌకర్యం, ఆటంకాలు లేకుండా తిరిగేలా వాహనదారులకు ఇబ్బంది లేకుండా సచివాలయాల ద్వారా కమిషనర్ ఆధ్వర్యంలో అవసరమైతే పోలీస్ సహాయంతో రాజకీయాలకు అతీతంగా ఒక ప్రత్యేక డ్రైవ్ చేపడతామని వివరించారు. పట్టణంలోని కొన్ని బజార్లలో ద్విచక్రవాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా ఉందన్నారు. అటువంటి పరిస్థితుల నుంచి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలంటే ఆక్రమణల్లో ఉన్నటువంటి వారు సహకరించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేయడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. ఆక్రమణల్లో ఉన్నవారు కూడా సహకరించాలని కోరారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

ఎన్నికల నిర్వహణకు ప్రధానోపాధ్యాయునికి ఉపాధ్యాయులందరూ సహకరించాలి.

అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించిన మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్

అన్ని రకాల రిజిస్టర్ల తనిఖీ. -ఉపాధ్యాయులతో సమావేశ నిర్వహణ.

విద్యాభివృద్ధికి ,పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు -విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 7**

ఈనెల 8వ తేదీ గురువారం పాఠశాలల్లో నిర్వహించనున్న పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వర్ కోరారు. గురువారం ఆయన కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హైస్కూలను సందర్శించారు .ఆ సందర్భంగా పాఠశాలకు వచ్చిన మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర కు కొమరోలు మండలం విద్యాశాఖ అధికారి 2 బొర్ర వెంకటరత్నం, ఆ పాఠశాల హెచ్ఎం దాసరి గురుస్వామి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం ,విద్యార్థుల విద్యాస్థాయి నోట్ పుస్తకాలు, ఐఎఫ్పి ప్యానల్ వినియోగం, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్, మధ్యాహ్న భోజన పథకం రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా డైరీలు, లెసన్ ప్లాన్లు రాయాలని లెసన్ ప్లాన్లు ,డైరీలు రాయని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉపాధ్యాయులు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థుల నోటు పుస్తకాలను కరెక్షన్ చేయాలని ఆయన సూచించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలోని అన్ని తరగతులను మానిటరింగ్ చేయాలని కోరారు. ఈనెల 8వ తేదీ గురువారం పాఠశాలలో నిర్వహించే పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని ,ఎన్నికల నిర్వహణలో ఉపాధ్యాయులందరూ ప్రధాన ఉపాధ్యాయునికి తమ పూర్తి సహకారం అందించాలని కోరారు. పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలకు సం బంధించిన విధివిధానాలను ఆయన వివరించారు .అనంతరం అదే గ్రా మంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల రోల్, హాజరు వివరాలను పరిశీలించారు .మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ ,రిజిస్టర్ల ను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పథకములకు సంబంధించిన బియ్యం, గుడ్లు, చిక్కిల నిల్వ, పంపిణీ తదితర అంశాలను పరిశీలించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం, హై స్కూల్ హెచ్ఎం గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ జి.శ్రీనివాస్



**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 07**

త్రిపురాంతకం మండల నూతన తహశీల్దార్ గా జి శ్రీనివాస్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వీఆర్వోలు వారి స్థానాలలోనే విధిగా ఉండాలని కోరారు. నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాధ్యతగా ఉద్యోగులు పని చేయాలని అందరికీ అందుబాటులో ఉండి రైతులకు ప్రజలకు విఆర్వోలు మంచి సేవలందించాలని కోరారు. అలా ఉండకుండా నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు . రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉంటానని తెలిపారు. నిర్భయంగా ఎవరైనా వచ్చి తమను సంప్రదించవచ్చని కోరారు.ప్రజలకు అందుబాటులో ఉండి మంచి గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు







**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 7**

కొనకనమిట్ల మండల పరిధిలోని ఎదురాళ్ళపాడు గ్రామ సమీపంలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనలో వద్దీమడుగు చెందిన బుధాల నాగరాజు సొంత పనుల నిమిత్తం కొనకనమిట్ల వెళ్లి తిరిగి సొంత గ్రామానికి వెళ్లే మార్గంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలియచేశారు.ఈ ఘటనలో నాగరాజు తలకి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలియచేశారు.స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో గాయాలైన నాగరాజును అంబులెన్స్ లో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో ఒంగోలు తరలించినట్లు సమాచారం.ఈ విషయం తెలుసుకున్న ఎస్.ఐ మాధవరావు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచేశారు.

# చేనేతలకు స్వర్ణ యుగం మొదలయ్యింది

## రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత













**చీరాల,ఆగస్టు 07,పెన్ పవర్**

చేనేతలకు స్వర్ణ యుగం మొద లయ్యిందని, రాష్ట్ర బీసీ సంక్షే మ, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. 10వ జాతీయ చేనేత దినోత్సవం, బుధవారం చీరాల జాండ్రపేట లోని, బట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో, అత్యంత ఘనంగా జ రిగింది.ముందుగా రాష్ట్ర మంత్రి సవిత జ్యోతిని వెలిగించి, కార్య క్రమాన్ని ప్రారంభించారు. చేనేత కార్మికులు మాట్లాడారు. చేనేత ల కష్టాలు, సమస్యలు పరిష్క రించడానికి కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, చిత్తశుద్ధితో పనిచేస్తుందని, మంత్రి సవిత అన్నారు. గత టిడిపి హయాంలో ఉన్న సం క్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తా మని చెప్పారు. కూటమి ప్రభు త్వం చేనేతలకు, పెద్దపీట వేసిం దని తెలిపారు. రాష్ట్రంలోని బీసీలు టిడిపికి వెన్నెముకలా ఉంటే..., చేనేతలు కుటుంబ సభ్యులుగా ఉన్నారని అభివ ర్ణించారు. చీరాలలో చేనేత పార్కు ఏర్పాటు చేస్తామని, ఆన్ లైన్ మార్కెటింగ్ ప్రారం భిస్తామని, నేతన్నల కొరకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పా టు చేస్తామన్నారు. 365 రోజు లపాటు చేనేతలకు పని కల్పి స్తామని, నేసిన వస్త్రాలకు మా ర్కెట్ సౌకర్యం కల్పిస్తామని, డిజైన్ల కొరకు ప్రత్యేక శిక్షణలు ఇస్తామన్నారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కొరకు, రాష్ట్రస్థా యిలో టాటా కన్సల్టెన్సీని,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మంగళగిరి లో ఏర్పాటు చేశారని వివరిం చారు. చేనేతలకు సంపూర్ణ న్యాయం జరిగేలా, సీఎం చంద్ర బాబునాయుడు అంకిత భావం తో పని చేస్తున్నారని, మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి రావా ల్సిన నిధులు రాబట్టేందుకు, చర్యలు తీసుకుంటామన్నారు. ఆప్కో దోపిడీకి గురైందని, ప్రస్తుతం బకాయిలన్నీ తీర్చి, నేతన్నలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. పోగులనే వస్త్రంగా మార్చిన కళాకారు లకు, స్వర్ణ యుగం వచ్చిందని మంత్రి తెలిపారు. గాంధీ స్ఫూర్తి తో, జనతా వస్త్రాలను పంపిణీ చేసిన ఎన్టీఆర్, చేనేతల అభి వృద్ధికి బాటలు వేశారన్నారు. అదే మార్గంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నడు స్తున్నారని వివరించారు.చీరాల కుప్పడం పట్టు చీరలకు, జియో ట్యాగ్ వచ్చేలా కృషి చేస్తామని, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. ఇలాంటి కుప్పడం పట్టు చీరల్లో డిజైన్ అరుదైనదిగా ఆయన అభివర్ణించారు. రీసెర్చ్ డెవల ప్మెంట్ సెంటర్ ద్వారా, మరింత అభివృద్ధిలోకి తెచ్చేలా కృషి చేస్తామన్నారు. చేనేత పార్కు చీరాలలో ఏర్పాటయ్యేలా, పార్లమెంటులో చర్చిస్తామని, పార్కు సాధించేవరకు అందరం నడుం బిగించి, సైనికుల్లా పోరా డుతామన్నారు. దేశం నుంచి రూ.10వేల కోట్ల విలువైన ఎగు మతులు,చేనేత ఉత్పత్తులేనని ఆయన చెప్పారు. చీరాలలో ఉత్పత్తి అయ్యే చేనేత వస్త్రాల ఎగుమతులు మరింతగా పెంచుతామన్నారు. చేనేత కార్మికులను కళాకారునిగా మార్చి, వారి ముఖంలో నిత్యం ఆనందం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకు నేలా, చేనేతలు నూతన విధా నాలపై దృష్టి సారించాలన్నా రు. దేశంలో 65 లక్షల మంది చేనేత కార్మికులు ఉండగా, అం దులో 70 శాతం మహిళా కార్మి కులే ఉన్నారని వివరించారు. వారి బతుకులు మారాలన్నా రు. చేనేతల కుటుంబాలలో చదువుతున్న విద్యార్థుల నైపు ణ్యాలను పెంచి, ఆ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా, కృషి చేస్తామన్నా రు. దేశ ప్రజలు ఎన్డీఏ ప్రభు త్వం వైపు, రాష్ట్ర ప్రజలంతా కూటమి వైపు, అభివృద్ధి కొరకు ఎదురు చూస్తున్నారని తెలిపా రు. స్వదేశీ వస్త్రాలు ధరించా లని చేపట్టిన ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేస్తూ..., చేనేత ల దినోత్సవాన్ని జాతీయ పం డుగ లా జరపడం అభినందనీ యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చేనేతల సమస్యలన్నీ, రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి, ఏడాదిలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. పదో జాతీయ చేనేత దినోత్సవాన్ని చీరాలలో జరపా లని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిలషించారన్నారు. వాతావ రణం అనుకూలత లేక, చీరాల కు సీఎం రాలేకపోయారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసా య రంగం ప్రథమ స్థానంలో ఉండగా, చేనేత రంగం రెండో స్థానంలో నిలిచిందన్నారు. అత్యధిక చేనేత ఉత్పత్తులు, చీరాల నుంచే ఎగుమతులు అవుతున్నాయని వివరించా రు.చీరాలలో 16 వేల మంది చేనేత కార్మికులు ఉన్నారని కలెక్టర్ చెప్పారు. వారంతా 71 సహకార సంఘాలుగా రిజిస్టర్ కాగా, అందులో 33 సంఘాలు మనుగడలో ఉన్నాయన్నారు. ప్రతి ఏటా చీరాల నుంచి రూ.30కోట్ల విలువైన వస్త్రాలను, చేనేతలు ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. చీరాలలో ఉత్పత్తి చేస్తున్న కుప్పడం పట్టు, చీరాల కు దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టిందన్నారు. చేనేతల ఉత్పత్తులను మరింత పెంచేం దుకు, ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందన్నారు. జాండ్రపేట, దేవాంగపురి గ్రామాలలో, 4వేల చేనేత కుటుంబాలను సర్వే చేశామన్నారు. చేనేతలకు అవసరమైనంత ముడిసరుకు దొరకడం లేదని, చేనేతలకు కూలి చాలడం లేదని, జిఎస్టి తొలగించాలని కోరినట్లు చెప్పా రు. అలాగే విద్యుత్ రాయితీ కల్పించాలని, మగ్గాలకు అను బంధమైన అచ్చులు, ప్రింటింగ్, డయింగ్ చేసేవారిని చేనేతలు గా గుర్తించాలని, అర్హులైన వారందరికీ పింఛన్లు అందడం లేదని, చేనేతలు చెప్పినట్లు ఆయన వివరించారు. వీటన్ని టిని రాష్ట్ర ముఖ్యమంత్రి కా ర్యాలయానికి నివేదించామ న్నారు. ఏడాదిలోగా చీరాలలో ని, చేనేతల సమస్యలన్నీ పరి ష్కరిస్తామన్నారు. చతికిల పడి న చేనేత వృత్తిని, తిరిగి అభి వృద్ధి చేస్తామని చీరాల శాసన సభ్యులు ఎం.మాలకొండయ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సార ధ్యంలో, చేనేతలకు ఎంతో మే లు జరుగుతుందన్నారు. అభి వృద్ధి వైపు ప్రభుత్వం నడుస్తుం దన్నారు.చేనేతల కష్టాలు తీర్చ డానికి, ప్రజలకు సేవ చేయాల నే ఉద్దేశంతో, ప్రభుత్వం అడు గులు ముందుకు వేస్తుందని, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. చేనేత వృత్తిపై అవగాహన ఉన్న ముఖ్యమంత్రి అధికారంలోకి రావడం ద్వారా, వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థ ను, సీఎం గాడిలో పెడతారని చెప్పారు. ప్రజా ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం, ప్రజల ముందుకు వచ్చిందన్నారు. చేనేతల సమస్యలన్నీ పరి ష్కరించడానికి, సీఎం చిత్తశుద్ధి తో పనిచేస్తున్నారని వర్ణించా రు.అనంతరం మంత్రి, పార్లమెంట్, శాసన సభ్యులను, చేనేత ప్రతినిధులు, గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మం త్రి, ఎంపి., ఎమ్మెల్యేలు, కలెక్ట ర్,అధికారులు పరిశీలించారు. చేనేత కార్మికుల కుటుంబాలను సందర్శించి, వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్ర మంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్ పావన మూర్తి, మాజీ మంత్రి పాలేటి రామారావు, మాజీ శాసన సభ్యులు బి. గరటయ్య, చేనేత ప్రతినిధులులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ..

# నేర నియంత్రణ లక్ష్యం..

*- ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్..*

*నేర నియంత్రణ లక్ష్యంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్న ప్రకాశం పోలీసులు..*









**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు 7**

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు,రద్దీ ప్రాంతాలు,ముఖ్యమైన కూడళ్లలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ కు పాల్పడినా, ఇతరులకు అసౌకర్యం కలిగేలా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, మద్యం తాగి వాహనాలు నడిపినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ-చలనా రూపంలో జరిమానాలు విధిస్తున్నారని, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా ట్రాఫిక్ రూల్స్, సీసీ కెమెరాలు ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పిస్తున్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,గంజాయి వంటి మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహించినారు.చట్ట వ్యతిరేక శక్తులను కట్టడి చేసేందుకు, రద్దీ ప్రాంతాల్లో చోరీలు/చైన్‌స్నాచింగ్‌లు, మహిళలు/ పిల్లలపై వేధింపులు నియంత్రణకు అనుమానితులను గుర్తించి విచారిస్తున్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు ఎస్సై సైదు బాబు



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 07**

జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సైదుబాబు అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధి బాలికల ఉన్నత పాఠశాల నందు బుధవారం ప్రధాన ఉపాధ్యాయులు కటకం సజన ఆధ్వర్యంలో ఎస్సై సైదు బాబు నేరాలు పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన. ఈ సందర్భంగా ఎస్సై సైదులు బాబు విద్యార్థులతో మాట్లాడుతూ అపరిచితులు వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఎలా ఉండాలో వివరించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ లకు పంపించే లింకులు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కటకం సజన, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కార్యకర్తలకు అందుబాటులో బుర్రా



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఈనెల 9 న శుక్రవారం ఉదయం 9 గంటలకు కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.